కర్నూలు | నంద్యాల
వార్త

22 సెప్టెంబర్ , 2023 శుక్రవారం పేజీలు 4


# రీ సర్వే లక్ష్యాలను సాధించాలి

**సరిహద్దు రాళ్ల నాటడం పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** రీ సర్వే కు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహాశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో రీ సర్వే అంశం పై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొదటి విడతలో 60 గ్రామాలకు రీసర్వే చేశామని, రెండవ విడతలో 18 గ్రామాలు రీసర్వే చేశామని తెలిపారు. ఇప్పుడు మూడవ విడత కింద 160 గ్రామాలు రీసర్వే చేయా లని లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు.. ప్రణాళికా బద్ధంగా పని చేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రతి రోజు మండల స్థాయి సిబ్బంది అందరూ ఫీల్డ్ లో ఉన్నారా లేదా అని పరిశీలించడంతో పాటు ఒకవేళ ఎవరైనా సెలవులో ఉంటే వెంటనే ఇంచార్జిలను నియమించి పనులను పూర్తి చేసేలా చూడాలని కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు... గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి రోజువారీ లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయం లోనే కరెక్షన్స్, మ్యుటేషన్స్ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ లాగిన్ లో ఎక్కువ శాతం మార్పులు, చేర్పులకు సవరణ చేయాల్సి వస్తే విఆర్ఓ, విలేజ్ సెక్రెటరీ ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రీ సర్వే పనులకు సంబంధించి సాధించిన పురోగతి తీవ్ర అసంతృప్తి కలిగించిందన్నారు..

2లో

## పూజలందుకుంటున్న 56 అడుగుల..

# భారీ మట్టి గణనాథుడు..!

- ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద మట్టి వినాయకుడు
- రాయలసీమలో మొదటి భారీ మట్టి విగ్రహం
- కలాకత్తా కళాకారులచే రూపకల్పన
- పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తున్న వినాయక భక్తబృందం



**కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో తుంగభద్ర నదితీరాన స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వినాయక భక్తబృందం వారిచరే ఏర్పాటుచేసిన 56 అడుగుల భారీ మట్టి గజరాజ వినాయకుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటు న్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద భారీ మట్టి వినాయకుడి గాను, రాయలసీమలో మొదటి అతిపెద్ద మట్టి వినాయక విగ్రహంగా నెలకొల్పడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా 50 అడుగులతో మొదలుపెట్టి ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని అడుగులు పెంచుకుంటూ ఈ సంవత్సరం 56 అడుగుల గజరాజ గణపతిగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు.ఈ 56 అడుగుల విగ్రహం నిర్మించడంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగించకుండా కాలుష్యం ప్రబలకుండా పూర్తిగా మట్టితో నిర్మించడం ఈ విగ్రహం ప్రత్యేకత...

2లో

- ఎంఎల్‌ఏ ఆదేశాలు బేఖాతరు
- రైతుల నుండి అధికారులు, డీలర్ల అక్రమ వసూళ్ళు..!
- అడ్రస్‌లేని హార్టికల్చర్ అధికారులు
- రూ.లక్షల్లో సంపాదిస్తున్న డీలర్లు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

*మంత్రాలయం, ప్రభాతవార్త :*

ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా అశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు.ఇప్పటివరకు రాష్ట్రం లోటు వర్షపాతంలోనే ఉంది.తద్వారా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనే సదుద్దేశంతో అధికంగా డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తోంది. ఏపిఎంఐపి(ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్) ద్వారా ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రభుత్వం అమలు చేస్తుంది.ఇందుకు రైతుల వద్దనుండి సానుకూలత బాగానే ఉంది. మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ప్రజలకు,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో అధికారులు గాని,ఇతర సిబ్బంది గాని అవినీతికి పాల్పడితే సహించేది లేదని పలుమార్లు బహిరంగ సమావేశాల్లో చెబుతుంటారు.అధికారులు మాత్రం ఎంఎల్ఏ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రైతులవద్దనుండి అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు.అయితే సంబంధిత అధికారులు,డ్రిప్ మెటీరియల్ డీలర్లు రైతుల వద్దనుండి అక్రమ వసూళ్ళకు పాల్పడు తుండడంతో రైతులు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కులు చూస్తున్నారు.

• వివరాలు 2లో



# డ్రిప్ ఇరిగేషన్‌లో.. మోసపోతున్న రైతన్న..!

# జై బోలో గణేశ మహారాజ్‌కి జై..!

: గంగమ్మ ఒడికి చేరిన బొజ్జగణపయ్య
: ప్రత్యేక ఏర్పట్లుతో ప్రభుత్వ అధికారులు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్21 ప్రభాతవార్త:** జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ భూమిమీదా గత నాలుగు రోజులగా వినాయక వేడుకలతో పట్టణం, గ్రామాలు కాలనీలు బొజ్జ గణపయ్యకి ప్రత్యేకమైనా పూజలతో మారుమ్రోగించి గంగమ్మ ఒడికి బొజ్జగణపయ్యను నిమజ్జనం చేశారు. గురువారం ప్రత్యేకంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక పాటలతో అటలు, పాటలుతో మండలపాల దగ్గర ప్రత్యేక అకర్షణీయంగా పోటా పోటిగా నిర్వహించుకోన్నారు. అన్నదానం కార్యక్రమాలను ప్రతి మండపాల దగ్గర నిర్వహించారు. సాయంత్రము లడ్డు వేలం పాటలను తేరుబజార్, లక్ష్మిపేట ఎస్ఎమ్‌టి కాలనీ, శివనగర్, సోమప్ప నగర్, ఉప్పరవీది, వడ్డేగేరి, తదితర కాలనీలతో పాటు శివసర్కిల్ నందు పాడగా రూ 52వేలకు గ్రామానికి చెందిన భక్తుడు పాడడం జరిగింది, అదేవిధంగా కోన్ని ప్రాంతల నందుకూడా వేలము పాటలతో పోటాపోటిగా పాడుకోవడం జరిగింది. ముఖ్యంగా భారి ఎత్తునా బాణాసంచాలతో ప్రత్యేక అకర్షణీయంగా వదిలారు. కోలాటాలు, కోయదోరలు, దైవ మూర్తుల వేశాదారులతో కోడవీటి ప్రాంతం, లక్ష్మిపేట, సోమప్ప నగర్, తేరుబజారు వాసులు ప్రత్యేకంగా నిలించారు. గ్రామాలలో ముఖ్యంగా భక్తులు దగ్గరలోని ఎల్ఎల్‌సి నందు నిమజ్జనం చేశారు. పట్టణంలోని వినాయక విగ్రాహాలు ఆదోని రోడ్డులోని ఎల్ఎల్‌సి కాలువ నందు మునిసిపల్ అధికారుల సంక్షములో క్రెన్లు ద్వారా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం చేశారు. ముఖ్యంగా డిఎస్‌పి సీతారామయ్య ఆద్వర్యంలో ప్రత్యేక బదోబస్తు నిర్వహించి పట్టణంలోని కాలనీలో వెలసిన వినాయక విగ్రాహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరలించడం జరిగింది. కుల మతాలకు అతీతంగా మైనార్టీలు, క్రైస్తవులు ద్వారా నిమజ్జనానికి వెళ్లుతున్న వారికి మంచినీరు, జూస్‌లును డిఎస్‌పి ద్వారా వారికి ఇవ్వడం ప్రత్యేకంగా నిలించారు.మూడువ రోజు 40శాతం నిమజ్జనం చేయగా, 60శాతం గురువారం వినాయక విగ్రాహాలను నిమజ్జనానికి భక్తులు వచ్చారు. మునిసిపల్ అధికారుల సంక్షంలో పరిశుభ్రంగా ఉండెవిధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. వినాయక మండలి వారు వారి పద్ధతులు ద్వారా విగ్రాహాలను ముందుకు పంపడంలో వారి సిబ్బంది సహాయ పడ్డారు, డిఎస్‌పి సీతారామయ్య,సిఐ మధుసుదన్,ఎస్‌ఐ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో ఎలాంటి అవచనీయ సంఘటనులు జరగకుండా నిమజ్జనాని పూర్తి చేశారు.



# రాష్ట్ర భవిష్యత్తుకోసం చావడానికైనా సిద్దం..!

- చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆమరణ దీక్ష
- తన సోదరుడు జగత్‌విఖ్యాత్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి అఖీల ప్రియ ఆమరణ దీక్ష



**నంద్యాల ,సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతులు, రైతు కూలీలు ప్రజల శ్రేయస్సు కోసం చావడానికైనా సిద్ధమేనని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి అఖీల ప్రియ, సోదరుడు జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఆమరణ దీక్ష చేపట్టారు. దీంతో ఆమరణ దీక్ష చేపట్టిన ఆర్‌కెఫంక్షన్‌హాల్ వద్దకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టిడిపి కార్యకర్తలు, ప్రజలు పార్టీలకతీతంగా తరలివచ్చారు. ఈసందర ్భంగా మాజీ మంత్రి అఖీల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పరిపాలన తెస్తానని చెప్పి రాక్షస పాలన చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయన పరిపాలన తీరుపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రజల తరుపున ప్రతిపక్ష నేత చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడితే ఆయనను వ్యక్తిగతంగా దూషించి వైకాపా నాయకులు అసెంబ్లీకి రాకుండా చేశారన్నారు. దీంతో చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ రాష్ట్రంలో పర్యటిస్తు ప్రజల సమస ్యలను దగ్గరుండి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నార న్నారు. అయితేప్రజల్లో వస్తున్న అదరణ చూసి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో వేయడం జరిగిందన్నారు. దీంతో 72 సంవత ్సరాల వయసులో చంద్రబాబు చల్లనీటి తో స్నానం చేయాల్సి న పరిస్థితిని కల్పించి వైకాపా నాయకులు రాక్షస ఆనందం పొందు తున్నారని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరె స్టుకు నిరసనగా అసె ంబ్లీలో చర్చకు రాకుండా వైకాపా నాయకులు అడ్డుకుంటు న్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే రా అని అసెంబ్లీ సాక్షిగా వైకాపా ఎమ్మెల్యేలు టిడిపి ఎమ్మెల్యేలపై దురుసుగా ప్రవర్తిసు ్తన్నారన్నారు.

**స్పెషల్ స్టేటస్ కాదు కానీ స్పెషల్ టీ కూడ తేలేకపోయారు:** రాష్ట్రానికి ప్రతే ్యక హోదా వస్తే ఎనో ్న పరిశ్రమలు వస్తాయని దీని వల్ల ఎంతో మంది యువతకు ఉపాధి వసు ్తందని అప్పట్లో జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారన్నారు. తాము అధికారంలోకి వస్తే తమ పార్టీకి చెందిన ఎంపీలతో రాజీనామా చేయించి స్పెషల్ స్టేటస్ తీసుకువస్తామని చెప్పడం జరిగిందన్నారు అయితే అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం నుండి స్పెషల్ స్టేటస్ కాదు గానీ స్పెషల్ టీ కూడ తేలేకపోయారని మాజీ మంత్రి అఖీల ప్రియ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పాటు ప్రపంచంలోని తెలుగు ప్రజలందరు, రైతు,ఉద్యోగులందరు వైకాపా పాలనపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అయ్యోపాపం అంటే వారిని కూడ వాలంటరీలు గుర్తించి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామని బెదిరిస్తున్నారని అఖీల ప్రియ అగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డి, మండ్ల గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు..!

- టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు
- 9వ రోజుకు చేరిన తెలుగుతమ్ముళ్ల రిలేనిరాహార దీక్షలు



**ఆదోని, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా..ఎన్ని పిటి వారెంట్లు ఇచ్చినా.. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని.. నియోజకవర్గ టిడిపి ఇంచార్ ్జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు,జిల్లా పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి,డాక్టర్ సురేంద్ర బాబులు అన్నారు. గురువారం తెలుగుతమ్ముళ్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర అరెస్టుకు సంఘీభావంగా ఆదోని నియోజకవర్గ కురువ సోదరులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. బాబు కోసం మేముసైతం అంటూ రాష్ట్ర తెలుగు యువత నాయకుడు బసాపురం వెంకటేష్ రక్తంతో రాజమంత్రి సెంట్రల్ జైలు స్నేహ బ్లాక్‌కు అయామ్ విత్ సిబిఎన్ అని పోస్టు కార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గొరవయ్య స్వాములు పెద్దఎత్తున తరలివచ్చి వారి ఆటపాటలతో మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ కోర్టులో జరిగిన వాదోపవాదనలు ప్రపంచం మొత్తం చూసిందని చంద్రబాబు రిమాండ్ ఎంత అక్రమమో ప్రజలకు అర్థమైంద న్నారు. ఫైబర్ నెట్‌తో నెలకు రూ.35కోట్లు చొప్పున 51నెలల్లో రూ.1785కోట్లు జగన్‌రెడ్డి వసూలు చేసుకున్నార న్నారు. సైకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ దీక్షలో బత్తిన కుబేర్‌నాథ్,కొలిమి వెంకటేష్,వెంకన్నపేట మల్లికార్జున, నాగలాపురం లింగన్న,మదిరె ఎల్లప్ప,దిబ్బనకల్ లక్ష్మన్న, నాగనాథనహళ్లి నరసప్ప,సతె కూడ్లూరు శేషప్ప,హనవాలు సిద్దలింగ, శాంతకుమార్‌లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నలగదొడ్డి లోకనాథ్,తిరుపాల్,కురువ ఎల్లప్ప,నాగప్ప, రామస్వామి, మాభాష,మల్లికార్జున,రంగస్వామి నాయుడు, బుద్దారెడ్డి, బాలాజీ, విరుపాక్షి,సైదుల్లా,రామాంజి,బడేసాబ్,బిచ్ అంజనప్ప, నరసింహులు,తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, బసవ రాజు,

**అనుమతులు లేని లాబరేటరీలు దందా చేస్తున్నాయి... గర్భస్థ శిశువు లింగ నిర్ధారణతో బ్రూణ హత్యలు ప్రోత్సహిస్తున్న స్కాన్ సెంటర్లు... జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కొందరి స్వార్థం కారణంగా మూడు పూవులు ఆరు కాయలుగా వెలిగిపోతున్నాయి. అలాంటి వాటిపై చర్యలు తీసుకోండంటూ మీడియా ప్రతినిధులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వివరిస్తే... అలాంటి అక్రమాలపై ఫిర్యాదు ఉంటే స్పందిస్తామని అంటున్నారు. అలాంటి అక్రమాలకు గురైన బాధితులు ఫిర్యాదు చేస్తే మాత్రం స్పందించడం లేదు. విసిగిపోయిన బాధితులు తమ ఫిర్యాదుపై విచారణ జరిగిందా లేదా అంటూ సమాచార హక్కు చట్టం మేరకు వివరాలు కోరిన ఆ శాఖలో ఎలాంటి స్పందన లేదు. బాధితులు మాత్రం సమాచార హక్కు మేరకు తాము సమర్పించిన అర్జీ బుట్ట దాఖలేనా అంటూ వాపోతున్నారు. ఈ లేబరేటరీలను, స్కాన్ సెంటర్లను కట్టడి చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏం చేస్తుంది అన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చే వారే లేరు. అక్రమార్కులకు అండగా నిలుస్తున్న వైద్యశాఖ అంటూ బాధితులు దుమ్మెత్తి పోస్తున్నారు..!**

• వివరాలు 2లో

కర్నూలు, ప్రభాతవార్త :

- అనుమతుల లేని లాబరేటరీలు..
- అక్రమంగా కొనసాగుతున్న స్కాన్ సెంటర్లు
- క్యాలిఫైడ్ టెక్నిషియన్‌లకు బదులు హెల్పర్లతో టెస్టులు
- తెలిసినా తెలియనట్లు పబ్బం గడుపుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ
- ధరల దోపిడీకి అల్లాడుతున్న ప్రజానీకం
- స్కాన్ సెంటర్ల ముసుగులో లింగ నిర్ధారణలు



# ల్యాబ్ టెస్టుల.. అక్రమాలు..!



# వలంటీర్ దారుణ హత్య..!

- హత్య పలు అనుమానాలు...
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్21, ప్రభాతవార్త ;** ఆదోని మండలంలోని మండిగిరి గ్రామ వలంటీర్ హరిబాబు(23) దారుణహత్యకు గురయ్యాడు. గత అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లో నిద్రిస్తున్న హరిబాబుకు ఫోన్ చేసి బయటకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేశరని తల్లి ఈరమ్మ, బంధువులు ఆరోపిస్తు న్నారు. డీయస్పీ శివనారాయణస్వామి, టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండిగిరి గ్రామ పంచాయతీ పరిధి లోని రాజీవ్‌గాంధీనగర్‌లో తల్లి ఈరమ్మతో పాటు తనయుడు హరిబాబు నివాసముంటున్నారు. హరిబాబు భరత్‌నగర్‌లో వలంటీర్గఆ పనిచేస్తు న్నాడు. అయితే బుధవారం రాత్రి రాజీవ్గ ఆంధీనగర్‌లో వినాయక విగ్రహ మండపాల వద్ద రాత్రి 11 గంటల వరకు ఉన్న హరిబాబు ఆ తర్వాత ఇంటికెళ్లాడు. 12 గంటల సమయంలో హరిబాబుకు ఫోన్ వచ్చింది. బయటకు వెళ్లిన హరిబాబు ఎంతసేపైనా ఇంటికి రాలేదు. తెల్లవారుజామున ఇంట్లో పడుకున్న ఈరమ్మ బయటికి వచ్చింది. కొడుకు కనిపించకపోవడంతో అనుమానం కలిగింది. ఇరుగుపొరుగు వారితో విచారించింది. తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఆ వీధిలోని మారెమ్మవ్వ గుడి సమీపంలో చనిపోయిన రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని హరిబాబుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న తల్లి బంధువులతో సంఘటనా స్థలానికి చేరుకుంది. తలపై మారుణాయుధాలతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు కనిపిస్తోంది. కొడుకును చూసి బోరున విలపించింది. విషయం తెలుసుకున్న డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు విక్రమసింహా, శ్రీనివాసనాయక్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పరిశీలించారు. హత్య సంఘటనపై స్థానికులను విచారించారు. హత్యా స్థలంలో హత్యకు సంబంధించిన స్థలంలో మృతుడి సెల్‌ఫోన్, ఆనవాళ్లను గుర్తించారు. తల్లి, బంధువుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని డీయస్పీ తెలిపారు. త్వరలోనే హంతకులను పట్టుకుంటామని తెలిపారు.

**- హత్యపై పలు అనుమానాలు...?**

వలంటీర్ హరిబాబు దారుణహత్యకు గురయ్యారు. హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతునా ్నయి. అతి దారుణంగా హరిబాబును చంపాల్సి న అవసరం ఎవరికి వచ్చింది. అసలు ఇంత దారుణంగా హత్య చేయాల్సి న అవసరం ఎవరికి ఉంది. అసలు విషయాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి. వలంటీర్ హత్యకు గురికావడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# పూజలందుకుంటున్న 56 అడుగుల భారీ మట్టి గణనాథుడు

**(తరువాయి)** ఈ విగ్రహం నిర్మాణం కోసం కలకత్తా నుండి విగ్రహం తయారుచేసే పనివారు 90 రోజులు రేయింబవళ్లు శ్రమతో పనిచేసి విగ్రహానికి రూపురేఖలు ఏర్పరిచి ఆధ్యాత్మికను పెంపొందించే విధంగా తయారు చేయడం జరిగింది.ఈ విగ్రహం తయారికి 10టన్నుల ఎర్రమట్టి మరియు నల్లమట్టిని ఉపయోగించడం జరిగింది.ఈ మట్టిని ప్రత్యేకంగా విగ్రహాల తయారికి ఉపయోగించే కలాకత్తా పరిసర ప్రాంతాల నుంచి తెప్పించి విగ్రహ నిర్మాణానికి ఉపయోగించడం జరిగింది.ఈ విగ్రహానికి 14 మంది కళాకారులు పాల్గొని నిర్మాణం చేయడం జరిగింది.ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ విగ్రహం భక్తుల నుండి విశేష పూజలం దుకుంటూ కర్నూలు నగరానికి శోభయమానంగా వర్ధిల్లుతుంది.

**పర్యావరణానికి హాని కలుగరాదు :** కళ్యాణ్‌కుమార్ లక్ష్మీనరసింహస్వామి వినాయక భక్తబృందం ఈ విగ్రహం ఏర్పాటు చేయడంలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ భక్తబృందం అధ్య క్షులు జి.కళ్యాణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ లక్ష్మీనరసింహ స్వామి భక్తబృందం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అయితే విగ్రహ నిర్మాణాన్ని ఎన్నో వ్యయప్రయాసాలతో నిర్మించామని ప్రభుత్వ శాఖల నుండి అన్ని రకాల అనుమతులు తీసుకుని విగ్రహం నిర్మాణం జరిగిందని పర్యావరణానికి హాని కలగకుండా కేవలం ఎండుగట్టి,మట్టి,వాటర్ కలర్స్‌తో నిర్మించడం జరిగిందని ఈ విగ్రహ నిర్మాణానికి సుమారు రూ.30లక్షలతో నిర్మించినట్లు తెలిపారు.ఇలా ప్రతి సంవత్సరం భక్తులు పర్యావరణానికి మద్దతుగా మట్టి వి గ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తుండడంతో ఇలా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

**మట్టి విగ్రహాలకు ప్రత్యేకం మన కర్నూలు నగరం : టీజీవీ సంస్థల అధినేత టీజీ భరత్**

నగరంలోని 56 అడుగుల గజరాజ వినాయకుడు విశేష పూజల్లో భాగంగా టీవీజీ గ్రూపు సంస్థల అధినేత,తెలుగుదేశం పార్టీ నాయకుడు టీజీ భరత్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ టీజీవీ సంస్థల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ఏర్పాటుచేసిన మట్టి వి గ్రహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని 7500 చిన్న మట్టి విగ్రహాలను ప్రతి ఇంటికి పంపిణీచేసి పర్యావరణానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.భవిష్యత్తులో ప్రతి వీధిలో ఇంట్లో మట్టి విగ్రహాలు ఏర్పాటుచేసి భారతదేశంలోనే మట్టి విగ్రహాలకు మన కర్నూలు నగరం ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి మా సంస్థల నుండి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు.56 అడుగుల భారీ మట్టి వినాయకుడిని ఏర్పాటుచేసిన లక్ష్మీనరసింహస్వామి వినాయక భక్తబృందానికి అభినందనలు తెలుపుతూ తన వంతు సహాయంగా రూ.లక్ష భారీ విరాళాన్ని ప్రకటించి ముందు ముందు పర్యావర ణానికి ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలకు మా సంస్థల నుండి తోడ్పాటు ఉంటుందని భరత్ తెలిపారు.

# డ్రిప్ ఇరిగేషన్‌లో నిలువునా మోసపోతున్న రైతన్నలు

**(తరువాయి)** మంత్రాలయం మండలంలో అధికారులు,డీలర్ల అనివీతికి అంతులేకుండా పోయిందని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని మాలపల్లి,సుంకేశ్వరి, బూదూరు,సూగూరు,మాధవరం, చెట్నహళ్ళి, 52-బసాపురం,పరమాన్‌దొడ్డి,రచ్చుమర్రి,వగరూరు గ్రామాల రైతులు అధికంగా డ్రిప్ ఇరిగేషన్ వేసుకున్నారు.మండలంలో అధికంగా సూగూరులో సుమారు 200 హెక్టార్ల పొలంలో డ్రిప్ వేసుకున్నారు. మాలపల్లి 100,చెట్నహళ్ళి 100.ప్రభుత్వం ఐదు ఎకరాలు లోపు ఉన్న రైతులందరికీ 90 శాతం రాయితీతో డ్రిప్ మెటీరియల్ అందిస్తుండగా కేవలం10 శాతం నగదు మాత్రం రైతులు డిడిల రూపంలో చెల్లించాలి.ఐదు ఎకరాలు కన్నా ఎక్కువ భూమి ఉన్న రైతులకు 70 శాతం ప్రభుత్వం రాయితీ కల్పిస్తుండగా 30 శాతం నగదు రైతులు చెల్లించాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది.మండలంలోని 52-బసాపురం గ్రామంలో 15 మంది రైతులకు గాను 11.38 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ సాగుచేశారు.అదేవిధంగా బూదూరు 27 మంది రైతులకు 28.24 హెక్టార్లు,చెట్నహళ్ళి 62 మంది రైతులు 44.56హెక్టార్లు,చిలకలదిన్నె 3 మంది రైతులు 1.46 హెక్టార్లు,మాలపల్లి 43 మంది రైతులు 33.67 హెక్టార్లు,సూగూరు అత్యధికంగా 162 మంది రైతులు 113.31 హెక్టార్లు,మాధవరం 12 మంది రైతులు 11.14 హెక్టార్లు,రాంపురం 17 మంది రైతులు 14.52 హెక్టార్లు,సుంకేశ్వరి 01 మంది రైతులు 0.85 హెక్టార్లు,వగరూరు 5 మంది రైతులు 3.44 హెక్టార్లలో రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలను పండిస్తున్నారు.అయితే సంబంధిత అధికారులు,ఆర్‌బికె సిబ్బంది,డ్రిప్ మెటీరియల్ డీలర్లు మాత్రం రైతుల వద్దనుండి అధిక మొత్తంలో వసూలు చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. రైతుల పొలాల్లో డ్రిప్‌మెటీరియల్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు రైతు వద్దనుండి అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది.అదేవిధంగా ఇన్‌స్టాల్ చేసిన పొలంలో కాకుండా మరో పొలంలోకి డ్రిప్ మెటీరియల్స్ వేసుకునే ఒడుకు కూడా అధికారులు లంచం అడుగుతున్నట్లు ఆయా గ్రామాల రైతులు చర్చించుకుంటున్నారు. తద్వారా డీలర్లు అక్రమంగా రూ.లక్షలు సంపాదిస్తున్నారు.తద్వారా ప్రభుత్వ ఆశయానికి డీలర్లు,అధికారులు తూట్లు పొడుస్తున్నారు.మండలంలో ముఖ్యంగా నాన్ సబ్సిడీ [illegible] రైతు వద్దనుండి రూ.వేలకు వేల అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలో ముఖ్యంగా ఫినోలెక్స్,సిగ్నెట్,నెటాఫిమ్,సుధాకర్ తదితర నాలుగు కంపెనీలకు చెందిన డ్రిప్ మెటీరియల్‌ను ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తోంది.అయితే డ్రిప్ మెటీరియల్ సరఫరా చేసే డీలర్లే రైతుల వద్దనుండి అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.మండలంలోని హార్టికల్చర్ శాఖలో ఇంత జరుగుతున్నా సంబంధిత హార్టికల్చర్ అధికారులు మాత్రం మండలానికి రావడమే మానేశారు.ప్రతి సోమవారం మండలకేంద్రమైన మంత్రాలయంలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే స్పందనకు సైతం హార్టికల్చర్ అధికారులు రావడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డ్రిప్ ఇరిగేషన్‌లో జరిగే అవినీతిని అరికట్టాలని రైతులు కోరుతున్నారు.ఈ విషయంపై ఏపిఎంఐపి ఏపిడి కృష్ణారెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా డ్రిప్ ఇరిగేషన్‌లో ఎటువంటి అవినీతి జరగడం లేదన్నారు.ఆర్‌బికె సిబ్బంది డబ్బులు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.డీలర్లు రైతులవద్దనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే అది మా పరిధిలోకి రాదన్నారు. కంపెనీపై చర్యలు తీసుకునేవిధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

# మృతిచెందిన యువకుడి కుటుంబానికి అండగా ఉంటాం

**– వెల్దుర్తి వైద్యశాలలో నివాళులు అర్పించిన రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి**

**వెల్దుర్తి , సెప్టెంబర్21,ప్రభాతవార్త :** నిమజ్జనంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి అన్నారు.మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో బుధవారం వినాయకుని నిమజ్జనం సమయంలో కుంటలో ప్రమాదవశాత్తు పడి వైద్యచికిత్సలకు తరలించే లోపే మరణించిన యువకుడు రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న ఆయన గురువారం వెల్దుర్తి వైద్యశాలకు వచ్చి నివాళులు అర్పించారు.అతని కుటుంబసభ్యులను పరామర్శించారు.అదేవిధంగా వైకాపా యువనాయకులు ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తనయుడు కంగాటి రాంమోహన్‌రెడ్డి సైతం అక్కడకు వచ్చి కుటుంబసభ్యులను ఓదార్చి భరోసా ఇచ్చారు.ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందేలా చూస్తామన్నారు.

# గోనెగండ్ల ప్రజలకు తీరనున్న తాగునీటి కష్టాలు..

**గోనెగండ్ల సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**

గోనెగండ్ల ప్రజలకు తాగునీటి కష్టాలు తీరని ఉన్నాయి.జలజీవన్ నిధులతో గోనెగండ్ల ప్రజల తాగునీటి కష్టాలు తీరని ఉన్నాయి. మండల కేంద్రమైన గోనెగండ్లకు జలజీవన్ మిషన్ కింద రూ.2.50కోట్ల మంజూరయ్యాయి.అందులో భాగంగా గురువారం ఎంపీపీ టి.నసూరుద్దిన్,గోనెగండ్ల మేజర్ సర్పంచ్ పి.హైమావతి,ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ శ్రీనివాసరెడ్డి ఓ ఆర్ హెచ్ ఎస్ ట్యాంక్ నిర్మాణానికి స్థానిక చింతలముని దేవాలయం దగ్గర భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల గ్రామానికి రూ.2.50 కోట్లతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామానికి మూడు ఓ ఆర్ హెచ్ ట్యాంకులు మంజూరయ్యాయి అన్నారు.అందులో ఒక ఓ ఆర్ హెచ్ ట్యాంకును ఇటీవలే ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఈశ్వరుడు దేవాలయం దగ్గర భూమి పూజ చేశారని అన్నారు.ఇప్పుడు రెండవ ట్యాంక్ అని అన్నారు.త్వరలో చాకలి వీధిలో ఓ అర్ హెచ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.అంతేకాక గ్రామానికి ఫిల్టర్ బెడ్లు మంజూరయ్యయిని అన్నారు.ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయి కనెక్షన్ ఇవ్వనట్లు తెలిపారు మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్,ఎంపీటీసీ పద్మనాభం,అడ్వకేట్ చంద్రశేఖర్, చింతలముని దేవాలయ కమిటీ సభ్యులు మందకల్,ఓబులయ్య,కౌలుట్లయ్య పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభం

**చాగలమర్రి,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రతి ఇంటిలోని కుటుంబీకుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంఎల్‌హెచ్‌పీలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను చేపట్టారు.మండలంలోని నాగల్లపాడు గ్రామంలో గురువారం ఎంఎల్‌హెచ్‌పీ భాగ్యలక్ష్మి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వివిధ రకాల వైద్యపరీక్షలు చేసి వారి కుటుంబ భద్రతకు టోకన్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లివేముల సచివాలయంలో వంద కుటుంబాల్లోని 500 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు.ఈ సర్వేలో ఇంటింటికి వెళ్లి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ప్రతి కుటుంబానికి టోకన్లను అందజేస్తున్నామని అక్టోబర్ నెల 3వ తేదిన మండలంలోని మల్లివేముల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అన్ని రకాల డాక్టర్లతో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను ఉచితంగా అందజేస్తామన్నారు.ఆరోగ్య కార్యకర్త,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రీ సర్వే లక్ష్యాలను సాధించాలి

**(తరువాయి)** అందుకే ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. నిర్దేశించిన గడువు లోపు అన్ని మండలాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేయాలన్నారు.. సమావేశానికి హాజరు కాని నందవరం విఆర్ఓ మీద చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రీ సర్వే ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా సమీక్షిస్తూ, పెండింగ్ లో ఉన్న భూహక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.. గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి ఒక రోవర్ కి ఒక టీమ్ ఉంటే 100 ఎకరాలు, అదే 2 టీమ్స్ ఉంటే 160 ఎకరాలు చేయాలని నిర్దేశించారు..రెండు రోవర్ లు ఉంటే 200 ఎకరాలు చేయాలని చెప్పడం జరిగిందని కానీ ఎవరూ కూడా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లేదని, ఇప్పటినుండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ పని పూర్తి కాగానే మూడు రోజులలో ఎల్పిఎమ్ జెనరేట్ చేయాలని సంబంధిత సర్వే అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయడం లో తక్కువ పురోగతి సాధించారని, పెండింగ్ లో ఉన్న లబ్దిదారుల వివరాలను త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ మధుసూధన్ రావు, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, సర్వే ఏడి విజయ సారథి తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానమే కావాలి

**చాగలమర్రి,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానమే కావాలని జీపీఎస్ వద్దు,సీపీఎస్ వద్దని ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ నాగేంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భద్రతలేని గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను రాష్ట్ర కేబినెట్ ఆమోదించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నమన్నారు.ఈ పెన్షన్ స్కీమ్ పేరులో గ్యారెంటీ ఉందికాని పెన్షన్ ఇవ్వడంలో గ్యారెంటీలేదన్నారు.ఉద్యోగులు,ఉపాధ్యాయులు వద్దని చెబుతున్నా జీపీఎస్ అమలుకు ప్రభుత్వం పూనుకోవడం దారుణమన్నారు.సీపీఎస్ ఉద్యోగుల పరిస్థితి పెన్నం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు ఉందన్నారు.అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి అయ్యాక జీపీఎస్‌ను ఆమోదించడం ఉదో ్యగులకు నమ్మక ద్రోహం చేయడమేనని విమర్శించారు.సీపీఎస్‌కు మరో ప్రతిరూపమే జీపీఎస్ అన్నారు.సీపీఎస్ కంటే ఎక్కువ నష్టంచేసే జీపీఎస్‌ను అమలు చేయాలి అనుకోవడం సరికాదని తెలిపారు.జీపీఎస్‌ను అమలు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల ఎస్టీయు శాఖ అధ్యక్షులు జి.మస్తాన్ బాషా,ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు,ఆర్థిక కార్యదర్శి మహబూబ్ ఉసేన్,స్టేట్ కౌన్సిలర్లు శివశంకర్,ప్రసాద్,జయరాజ్,జిల్లా కౌన్సిలర్ నారాయణరెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, శేషాద్రి,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం

**ఆదోనిటౌన్, సెప్టెంబర్21, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని 35వ వార్డు పంజరాపోల్ వీధిలో వెలిసిన అభయాంజనేయ వినాయక మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. మధుసూదనశర్మ మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా గణనాథులను ఏర్పాటు చేసుకోవడం వల్ల కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని సంతోషగా పండగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి ఒకసారి ఐదు రోజులపాటు వీధిలోని ప్రజలంతా కలిసి సంతోషంగా గడపడానికి చాలా మంచి సువర్ణావకాశమని గణనాథుని ఆశీస్సులు కలుగుతాయని చెప్పారు. కురువ రవి, అగ్గి రాముడు, అబ్రహం, భరత్, వేణు, లక్ష్మన్న, ప్రసాద్, వీరేష్, రాము, వీరేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పై జాగ్రత్తలు వహించాలి

**బనగానపల్లె,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం 5వ సచివాలయం పరిధిలోని మోడల్ స్కూల్ గురుకుల హాస్టల్,బీసీ బాయ్స్ హాస్టళ్లను గురువారం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు మరియు ఎంపీహెచ్‌వో నల్లగట్ల వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు,నల్లగట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి,జ్వరం,జలుబు,దగ్గు,ఒళ్లునొప్పులు మొదలైన లక్షణాలు కనపడితే మందుతు తీసుకుని వాడుకొని జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.అదే విధంగా మలేరియా,డెంగ్యూ,టైఫాయిట్,ఫీవర్ మరియు రక్తహీనత పై పిల్లలకు అవగాహన కల్పించి ప్రతి గురువారం ప్రతిఒక్కరు భోజనం చేసిన అనంతరం ఐరన్ ట్యాబెట్లు తీసుకుని రక్తహీనతకు గురికాకుండా హాస్టల్‌లో పెట్టే మంచి పోషహాకారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాఘవేంద్ర,ఎంఎల్‌హెచ్‌పీ రమేష్,ఏఎన్ఎం గ్రేషమ్మ మరియు ఆశావర్కర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన స్థలం రీ సర్వే

**చాగలమర్రి,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** మండలంలోని తోడేళ్లపల్లె గ్రామంలో వివాదస్పదంగా మారిన దళితుల స్మశానవాటిక స్థలం వైఎస్సార్ భూరక్ష భూసర్వే శాశ్వత పథకంలో భాగంగా గురువారం రీసర్వే చేపట్టడం జరిగింది.గ్రామ సమీపంలోని వంక పోరంబోకులో ఉన్న స్మశానస్థలంను రోవర్ సహాయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి,మండల సర్వేయర్ మద్దిలేటి,సచివాలయ సర్వేయర్ రసూల్ గౌస్,వీఆర్వో చంద్రహాస్ ,దళితులు బాలాజీ,జీవన్,ప్రసాద్,మనోహర్‌ల ఆధ్వర్యంలో రీసర్వే చేపట్టడం జరిగింది.స్మశానవాటికను చూపించి హద్దులు ఏర్పరిచి స్మశాన స్థలంను దళితులకు చూపించడం జరిగింది.

# ఎంబీబీఎస్ కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలి

**కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ రెండవ కౌన్సిలింగ్ అడ్మిషన్లను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ కర్నూలు జిల్లా ప్రధాన కార ్యదర్శి సత్యనారాయణ గుప్తా ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు లాజరస్ ఏజస్,కర్నూలు ముస్లింమైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా ఉసేన్, కాంగ్రెస్ నాయకులు వి.సు బ్రహ్మణ్యం,ఎస్ఎం ఖాద్రీ డీఆర్వో మధుసూదన్‌రావును కలిసి ఎంబీబీఎస్ రెండవ కౌన్సిలింగ్ అడ్మిషన్లను వెంటనే రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎంబీబీఎస్ రెండవ కౌన్సిలింగ్‌లో అవకతవకలు జరిగాయని దీనిని రద్దు చేసి మళ్లీ కౌన్సిలింగ్ నిర్వహించాలని,ఓపెన్ కేటగిరిలో సీటు పొందిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు ఏర్పాటు చేస్తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థులకు రావాల్సిన రిజర్వేషన్ స్తానంలో ఓపెన్ కేటగిరిలో అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తూ రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు సీట్లు కోల్పోవడం జరుగుతుందని దీని వల్ల చాలా మంది విద్యార్థులు వారి భవిష్యత్తును కోల్పోవలసి వస్తుందని వాపోయారు.కావున ఈ విషయాన్ని గమనించి వెంటనే కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలని తెలిపారు.

# చంద్రబాబు విడుదలకై పోస్ట్ కార్డు ఉద్యమం

**ఆదోని రూరల్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదలకై టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ గురువారం పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించారు. గురువారం స్థానిక పోస్టాఫీసు నందు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప అవినీతి కేసులో ఆరోపణలు వస్తే అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి అవసరమని న్యాయవాది ముకుల్ రోహత్గి ఆనాడు అన్నారని కానీ ఇప్పుడు చంద్రబాబునాయుడు కేసులో గవర్నర్ అనుమతి అవసరం లేదని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. యడ్యూరప్ప విషయంలో అలా..చంద్రబాబునాయుడు అంశంలో ఇలా..ఎందుకని నిలదీశారు. ఇప్పుడు సిఐడి అధికారులు చంద్రబాబును రిమాండ్‌కు ఇవ్వాలని అడుగుతున్నారని ఆధారాలు లేకుండ ఏం చేస్తారని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థపై సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం మాజీ సిఎం చంద్రబాబుకు అనుకూలంగా హైకోర్టులో తీర్పు వచ్చే అవకాశం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రాబోతుందన్నారు. నారా లోకేష్ తండ్రి కష్టాల్లో ఉన్నప్పుడు కొడుకుగా తన భాద్యత నిర్వర్తిస్తున్నాడన్నారు. లోకేష్‌ను కూడా ఏదో ఒక అక్రమ కేసులో అరెస్టు చేయాలని చూస్తున్నారని ఇది రాజకీయ కక్ష్యతోనే చేస్తున్నారని ప్రజలందరికి తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రామకృష్ణ,తెదేపా సీనియర్ నాయకులు గోవిందయ్యశెట్టి,సాదిక్‌వలి,బెస్త ఓంకార్,భరత్‌కుమార్,చిరంజీవి,బాబురావు,వీరేష్,కోట్ల వీరస్వామి,రాఘవేంద్ర,ఢణాపురం నాగిరెడ్డి, వేమన్న,బసప్ప,నాగనాథనహళ్లి బసి కాలనీ నాయకులు రవికుమార్,సోమేష్, శంకర్,గోపాల్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్లు ఆమోదించేవరకు పోరాడుతూనే ఉంటాం

**ఆస్పరి,సెప్టెంబరు 21,ప్రభాతవార్త**

పార్లమెంట్‌లో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదించేంతవరకు పోరాడుతూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సంజప్ప మాదిగ,మండల కన్వీనర్ రామాంజనేయులు మాదిగ,మండల ఇంచార్జ్ చిన్న సంజప్ప మాదిగలు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆస్పరిలో ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక అయిన ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కాలం గడపాలని చూస్తే ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మాదిగలు చట్టబద్దతకే మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తక్షణమే పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు పూజారి శ్రీనివాసులు,పెద్దయ్య, కార్తీక్,మల్లయ్య, లక్ష్మన్న,రాజు, గురుమూర్తి,రవి,శేఖర్,వీరేష్,రంగన్న,నారాయణ,చంద్ర,తిక్కయ్య పాల్గొన్నారు.

# చంద్రబాబు బయటకు వచ్చేవరకు పోరాటం ఆగదు

**– టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి**

**మంత్రాలయం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బయటకు వచ్చేవరకు మా పోరాటం ఆగదని టిడిపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక మంత్రాలయంలో చంద్రబాబుకు మద్దతుగా మేముసైతం అంటూ ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేనిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంబరాలు చేసుకుంటున్న వైసిపి నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.కాబట్టి చంద్రబాబు విడుదల అయ్యేవరకు మా దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.అంతకుముందు టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు టిప్పుసుల్తాన్, ఉమర్‌సాబ్,సాయిబాబా,అబ్దుల్ రెహ్మాన్,వగరూరు అబ్దుల్ తదితర వారితో పాటు సుమారు 100 మంది సోదరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో చెరువుల పరిశీలన

**పత్తికొండ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త**

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చెరువులను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 77చెరువులకు నీరు పంపిణీ చేస్తామని ఈ నెల 18న క్రిష్ణగిరి మండలంలో ఆర్భాటంగా ప్రారంభించిన సిఎం జగన్ తుగ్గలి మండలంలోని ఒక్క చెరువుకు మాత్రమే నీరు పంపిణీ జరిగిందని ఎద్దేవచేశారు. పత్తికొండ మండలంలో మూడు చెరువులకు, తుగ్గలి మండలంలో 13చెరువులకు,మద్దికెర మండలంలో ఒక్క చెరువుకు కూడా పంపిణీ జరగలేదన్నారు.

# జిల్లా స్పోర్ట్స్‌కు ఎంపికైన తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**దేవనకొండ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆలూరు తాలుక పరిధిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆటల పోటీలలో దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 19మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యస్‌డియస్ జ్యోతి,సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్‌లు తెలిపారు. ఆలూరులో ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 15,16వ తేదీల్లో 6మండలాల విద్యార్థిని,విద్యార్థులు జిల్లా ఆటలకు ఎంపికయ్యారని మా పాఠశాల నుండి కబడ్డీ-17కి ముగ్గురు,కబడ్డీ-14కి ఇద్దరు,ఖోఖో-17కి 7మంది,ఖోఖో-14కి ముగ్గురు, అథ్లెటిక్స్‌లో నలుగురు జిల్లాకు ఎంపికైనట్లు వారు తెలియజేశారు. ఈ ఎంపిక కొరకు కృషి చేసిన పిఈటి ఎన్ వీణ,గాదె రోషన్న,మధుసుధన్‌రెడ్డి,సోషల్ టీచర్లను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్టీకమాడిటి గ్రేడింగ్, ప్యాకింగ్ మిషన్ ద్వారా రైతులకు ఉపయోగకరం

**కరూ ్నలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్తః** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో నూతన మల్టీకమాడిటి గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ మిషన్‌ను రూ.57లక్షలతో ఏర్పాటు చేసిన ప్రాంతీయ మార్కెట్ సంచాలకులు, కడప, ఎంపికశ్రేణి, కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు. జిల్లా అగ్రిట్రేడ్ మరియు మార్కెటింగ్ అఫీసర్, కర్నూలు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎ.ఎం) కర్నూలు వారి సమక్షంలో మల్టీకమాడిటి మరియు ప్యాకింగ్ మిషన్‌ను వాముపై ట్రల్‌రన్ చేయడం జరిగింది. కర్నూలు మార్కెట్‌యార్డుకు వచ్చు రైతులు తమ సరుకును ఈమల్టీ కమాడిటి గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ మిషన్ సరుకును గ్రేడింగ్ చేసుకొని సద్వినియోగం చేసుకొని తమ సరుకుకు నాణ్యమైన ధర పొందవచ్చని ఈమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈమిషన్ నందు వాము, జొన్నలు, శెనగలు, కొర్రలు, కందులు, ఆముదాలు, మొక్కజొన్నలు గ్రేడింగ్ చేసుకునే సదుపాయం మార్కెట్‌యార్డులో కల్పించడం జరిగింది. కావునా రైతు సోదరులందరు ఈ విషయాన్ని గమనించి తమ సరుకును గ్రేడింగ్ చేసుకోవడానికి కల్పించడమైంది. దీని కారణంగా రైతులకు మంచి ధర పలకడం వల్ల ఆదాయం పెరుగుతుందని మార్కెట్‌యార్డు కమిటీ వారు తెలిపారు.

# కొత్తపేట విద్యార్థి రన్నింగ్‌లో ఫస్ట్

**దేవనకొండ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఎస్ సలీం అనే విద్యార్థి 100మీటర్స్ రన్నింగ్‌లో విన్నర్‌గా గెలుపొందాడు. ఈ విద్యార్థి ప్రస్తుతం కర్నూలు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. అలాగే 5మీటర్ల లాంగ్ జంప్‌లో కూడా రన్నర్‌గా గెలుపొందాడు. ఈ విద్యార్థిని జిల్లా క్రీడలకు ఎంపికయ్యాడు.

# లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ప్రపంచ శాంతి

**నంద్యాల టెక్కె ,సెప్టెంబరు 21, ప్రభాతవార్తః** ప్రపంచ శాంతి దినోత ్సవాన్ని పురష్కరించుకొని నంద్యాల లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో స్థానిక రావు కళాశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పి వి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.సహదేవుడులు ముఖ్యులుగా పాల్గొని ప్రసంగించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ 2001వ సంవత ్సరం నుండి ప్రతి ఏటా ఐక్యరాజ్య సమితి పిలుపుమేరకు సెప్టెంబరు 21న ప్రపంచశాంతి దినోత ్సవం నిర్వహిస్తునట్లు తెలిపారు. వివక్ష అపండి శాంతిస్థాపన చేయండి ఐక్యరాజ్య సమితి ఈసంవత ్సరం ప్రపంచశాంతి దినోత ్సవ నినాదం ప్రకటించిందన్నారు. డా.సహదేవుడు మాట్లాడుతూ ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర అద్వితీయమని బుద్ధుని నుండి గాంధీ, మదర్‌థెరిసా వరకు ప్రపచంలో శాంతిస్థాపన కోసం విశేష కృషి జరిగిందన్నారు. ప్రపంచశాంతి స్థాపనలో భారతదేశం పాత్ర అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇమ్రాన్, అఖీల్, రేహాన్‌లకు నంద్యాల లయన్స్‌క్లబ్ బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సోమేసుల నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ సుంకయ్య అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ పిరియడ్‌లో సిపిఆర్ చేయడంపై అవగాహన

**కర్నూలు విద్య, సెప్టెంబరు 21, ప్రభాతవార్తః**

మైపర్‌లో బెసిక్ లైప్ సపోర్టుపై వర్కుషాపు కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మదర్‌థెరిసా ఫార్మసీ కళాశాల నందు గురువారం బెసిక్ లైప్ సపోరు ్టపై కిమ్స్ హాస్పటల్ సౌజన్యంతో కార్డియాక్ అరెస్టు జరిగినపు ్పడు సిపిఆర్ చేయడం ద్వారా అలాగే గోల్డెన్ పిరియడ్‌లో సిపిఆర్ చేయడం గుండెను నార్మల్ పరిస్థితికి తీసుకురావడంతో ఎంతో విలువైన ప్రాణాన్ని కాపాడవచ్చున్నారు. విద్యార్థులకు డిమోన్ ్స్ట్రేషన్ చేసి కొందరు విద్యారు ్థలతో ప్రాక్టీస్ చేయించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో కిమ్స్ డా.వి మురళీకృష్ణ, డా.కె రాఘవలు పాల్గొని విద్యార్థులకు వర్కుషాపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు ఆదిమూలపు సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెస్ట్‌ల అక్రమాలు..!

**(తరువాయి)** తాజాగా ఇలాంటి సంఘటన ఒకటి గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగింది. కర్నూలు నగరంలోని దివ్య డయాగ్నోస్టిక్ సెంటర్, ఓం స్కాన్ సెంటర్‌లలో అక్రమాలు జరిగాయని బాధితులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు స్పందించలేదు సరి కదా కనీస వివరణ కూడా ఇవ్వలేదు. దీంతో సమాచార హక్కు చట్టంతో అధికారులను స్పందింపచేయాలని భావన కలిగి... ఆ మేరకు జూన్ నెలలో సమాచార హక్కు చట్టం మేరకు సదరు స్కాన్ సెంటర్లపై విచారణ, ఇతర వివరాలు లేబరేటరీల అనుమతులు తెలియజేయాలని కోరారు. కానీ ఆ శాఖ మాత్రం ఏం మాత్రం స్పందించలేదు. దీంతో డిఎంహెచ్వో కార్యాలయంలో తన అర్జీ విషయమై ప్రశ్నించాడు. అక్కడ డెమో సెక్షన్ అధికారిణి ఆ విషయంపై సరైన వివరాలు తెలియజేయకపోవడంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అయినప్పటికీ అతనికి సమాచార హక్కు చట్టం మేరకు వివరాలు ఇవ్వలేదు. సాధారణంగా సమాచార హక్కు చట్టం మేరకు 30 రోజులలో వివరాలు ఇస్తారు. ఇక్కడ 100 రోజులు పూర్తయిన ఆ విషయంపై వైద్యశాఖ స్పందించడం లేదు. ఆ విషయంపై బాధితులు మీడియాకు వివరాలిచ్చారు. ఆ మేరకు ప్రభాతవార్త పరిశీలించగా చాలా ఆసక్తికర విషయాలు తెలిశాయి.

చాలా లాబరేటరీలకు సరైన అనుమతులు లేవు అన్నది నిర్వివాదాంశం. అనుమతులు సరే కనీసం క్వాలిఫైడ్ టెక్నీషియన్స్ కూడా అక్కడ ఉండడం లేదు. ఒక టెక్నీషియన్ వద్ద పని నేర్చుకొని హెల్పర్‌గా పనిచేసే వారు లేబరేటరీలు నడుపుతున్నారు. క్వాలిఫైడ్ టెక్నిషియన్‌కు రెండు మూడు ప్రాంతాల్లో ల్యాబ్‌లో ఉంటాయి. అన్ని ల్యాబ్ లలో హెల్పర్లను పెట్టి అతను పర్యవేక్షిస్తూ ఉంటాడు. హెల్పర్లు చేసే ల్యాబ్ టెస్ట్ లు ఎంత వరకు కరెక్ట్‌గా ఉంటాయి అనే విషయం చెప్పనవసరం లేదు. అలాంటి ల్యాబ్ టెస్టులతో చాలామంది రోగులు లేని రోగాలతో కుస్తీ పడుతున్నారు. ఇదంతా ల్యాబ్ రిపోర్టర్ల తప్పిదమే ఆనడంలో సందేహం లేదు. ఇది ఇలా ఉండగా కొందరు ప్రైవేటు డాక్టర్లు ఇలాంటి లేబర్ రిపోర్ట్‌లను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలున్నాయి. డాక్టర్ రాసిన రిపోర్ట్ టెస్ట్ నెగిటివ్ అయిన పాజిటివ్ అని రాస్తూ రోగులను దోచుకుంటున్నారు. ఇక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పరిధిలో ఉన్న ల్యాబ్‌లలో వాడే కెమికల్స్‌లో కూడా నాణ్యత లేకపోవడం గమనార్హం. మరి ఆ ల్యాబ్‌లను ఎవరు తనిఖీ చేస్తారు..? వాటి అనుమతులు పరీక్షించేది ఎవరు? అక్కడ టెస్టులు చేసే పర్సన్ క్వాలిఫైడ్ కాదా అని చెక్ చేసే వారెవరు..? వారు వాడే కెమికల్స్ సరైనవా ? కాదా అని పరీక్షించాల్సిన అధికారులు ఎవరు? వీటికి సమాధానాలు ఎప్పటికీ దొరకవు. ఇంకా సదరు లేబరేటరీల మంచి వెలువడే బయో మెడికల్ వేస్ట్ క్లియరెన్స్‌కు సంబంధించిన వివరాలు ఎక్కడఉండవు.ఆయా లేబరేటరీలకు ఆదాయమే పరమావధిగా టెస్టులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నది బహిరంగ రహస్యం.

స్కాన్ సెంటర్లో పరిస్థితి మరో విధంగా ఉంది స్కాన్ సెంటర్లలో చాలా వాటిలో క్వాలిఫైడ్ పర్సన్స్ లేరు. పెథాలజిస్ట్ ఆధ్వర్యంలో జరగాల్సిన టెస్టులని అక్కడి హెల్పర్లే పూర్తి చేస్తారు. ఇక కొన్నిచోట్ల పేరు మాత్రమే వాడుకుని, రిపోర్టులు కూడా కంప్యూటర్ ప్రింట్ల ద్వారా తీసి ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరో విషయమేంటంటే సిటీ స్కాన్, బ్రెయిన్ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ లాంటి పెద్ద పెద్ద టెస్టులకు ఒక్కో స్కాన్ సెంటర్లో ఒక్కో రేటు ఉండడం, ఇవన్నీ ఇలా ఉంటే కొన్ని స్కాన్ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేస్తున్నారు. సాధారణంగా పిండం పెరుగుదల, లోపాలు తదితర విషయాలకు సంబంధించి డాక్టర్ స్కాన్ చేయాలని రాయడంతో స్కానింగ్ టెస్ట్ చేస్తారు. ఇక్కడ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించరాదు. అయితే గర్భిణీ మహిళలకు చేసే స్కానింగ్ లలో 70 శాతం స్కానింగ్ లలో లింగ నిర్ధారణ ఓరల్‌గా చెప్పేస్తున్నారు. దీంతో గర్భంలో ఉన్నది ఆడ శిశువు అయితే అబార్షన్‌లకు వెళ్తున్న వారు చాలామంది ఉన్నారు. ఇలాంటి అక్రమాలు తరచుగా బయటపడుతూనే ఉన్నాయి. అయినా స్కాన్ సెంటర్లపై పర్యవేక్షణ అనేది లేనప్పుడు ఎన్ని అక్రమాలు జరిగిన అడిగేదెవరు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాత్రం వీటిపై ఎప్పుడో ఒకసారి అంటే పర్మిషన్లు రెన్యువల్ సమయంలో మాత్రమే దృష్టి పెడుతుంది. వారు రెన్యువల్‌కు అప్లై చేసుకున్నప్పుడు తనిఖీ చేశామని చెప్పుకుంటూ తమ సంతృప్తి మేరకు పనులు చక్కబెట్టుకుంటారు. తర్వాత ఏదైనా ఫిర్యాదు వస్తే పిలిపించి మరో మారు పనులు చక్కబెట్టుకుంటారు. అంతేగాని ఒక ప్రత్యేకంగా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణలపై పర్యవేక్షణ పెట్టి అబార్షన్లను ఆపలేకపోతున్నారు. ఇది వారి విధి మాత్రమే కాదు కనీస మానవత్వం అన్న విషయం కొందరు అధికారులకు గుర్తు రాకపోవడం శోచనీయం. ఈ విషయాలు తాజాగా వెలుగులోకి రాలేదు. చాలా ఏళ్లుగా ఇదే తంతు జరుగుతోంది. ఇలాంటి వివాదం రేగినప్పుడు జిల్లా అధికారులు మందలిస్తే... అప్పటికప్పుడు ఉరుకులు పరుగులతో పని చేసి జిల్లా ఉన్నతాధికారులు శాంతించాక తిరిగి అదే దందాను ప్రొత్సహిస్తారు. ఏది ఏమైనా జిల్లాలో ఉన్న లాబరేటరీల అనుమతులు అధికారుల ఇష్టానుసారం ఇచ్చుకున్నా... ల్యాబ్ టెస్టులు మాత్రం క్వాలిఫైడ్ టెక్నీషియన్‌తోనే జరిగే విధంగా చూస్తే జిల్లా ప్రజలకు ఎంతో మేలు చేసిన వారు అవుతారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో జరిగే ధరల దోపిడితో పాటు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అడ్డుకుంటే ప్రజా శ్రేయస్సుకు తోడైన వారు అవుతారు. ఇలాంటి వివాదాలపై జిల్లాలో పని చేసిన ప్రతి కలెక్టర్ వైద్యశాఖాధికారులను మందలించిన దాఖలాలు ఉన్నాయి. అయినా మార్పు రావడం లేదు. ఆ మార్పు ఎప్పుడు వస్తుంది అనే ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి.

## చెన్నంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబానికి సిఎం అభయం

:- తక్షణ ఆర్థిక సహాయం కోసం రూ.lలక్ష అందజేత

:- త్వరలో కుమారునికి ఉద్యోగం





**తుగ్గలి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఒరగంటి వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభయం అందించారు. ఇటీవల ఒరగంటి వెంకటేశ్వర్‌రెడ్డి కిడ్నీ వ్యాధితో కోలుకోలేక మృతిచెందడం జరిగింది. వెంకటేశ్వర్‌రెడ్డికి కిడ్నీ సమస్య ఉండడంతో ఆయన భార్య కిడ్నీ దానం చేయడంతో అతనికి కిడ్నీ అమర్చి ఆపరేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. అయితే ఆపరేషన్ చేసిన 3నెలలలోపు అతడు మృతిచెందాడు. వెంకటేశ్వర్‌రెడ్డి వైద్యానికి కుటుంబ సభ్యులు సుమారు రూ.40 లక్షల దాకా హాస్పిటల్‌కు ఖర్చుపెట్టడం జరిగిందని జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 19న లక్కసాగరం హంద్రీనీవా ప్రాజెక్టు పంప్‌హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వద్దకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుడు జనార్ధన్‌రెడ్డిని తీసుకెళ్లి కుటుంబ సభ్యుల భాదలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వివరించడంతో స్పందించిన సిఎం తక్షణ ఆర్థిక సహాయం రూ.1లక్ష ఇవ్వాలని, అలాగే ఉపాధి హామీ పథకంలో ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు ఇవ్వడంతో వెంటనే కలెక్టర్ సృజన రూ.1లక్ష వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుడు జనార్ధన్‌రెడ్డికి చెక్కు అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభయం ఇవ్వడం తమకెంతో ధైర్యం నింపిందన్నారు. తమ తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేయడం వల్ల తమను గుర్తించి తమకు సిఎం జగన్, ఎమ్మెల్యే శ్రీదేవమ్మలు అభయం ఇవ్వడంతో తమకు వైఎస్సార్‌సిపి పార్టీ న్యాయం చేసిందన్నారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## ప్రణాళిక బద్దంగా అక్రమ మద్యం అరికట్టాలి..



**కోసిగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** కర్ణాటక నుండి ఆంధ్ర రాష్ట్రానికి అక్రమంగా తరలుతున్న మద్యం రవాణాపై ప్రణాళిక బద్దంగా నిఘా ఏర్పాటు చేసి అరికట్టాలని రాష్ట్ర డిప్యూటి కమీషనర్ నాగమద్దయ్య అన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రాష్ట్ర కమీషనర్ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య జిల్లా సెబ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్‌తో కలసి కోసిగి సెబ్ సర్కిల్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కోసిగికి అక్రమంగా తుంగభద్ర నది ద్వారా మద్యం రవాణా కొనసాగుతున్న నేపథ్యంలో సెబ్ పోలీసు సిబ్బంది ఈ అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు సిఐ సృజన్‌బాబుతో కలసి ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు.. ఇందుకోసం ప్రతి పోలీసు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరును తీసుకురావాలన్నారు.. అక్రమ మద్యం రవాణ చేస్తున్నవారు ఎవరైనా సరే వదిలిపెట్టరాదని, తప్పని సరిగా కేసులను నమోదు చేసి రిమాండ్‌కు పంపాలన్నారు..అప్రమత్తంగా ఉంటూ మద్యం రవాణాను అరికట్టాలన్నారు.. అనంతరం స్టేషన్‌లో ఉండే కేసుల రికార్డులను పరిశీలించారు.. సిబ్బంది విషయంలో పనితీరును పరిశీలించారు.. అంతేకాక కేసుల నమోదు గురించి ఆరా తీసారు.. ఈ సందర్భంగా సెబ్ సూపరింటెండెంట్‌తో కలసి స్టేషన్ పరిదిలోని వివిధ అంశాలపై చర్చించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి సెబ్ సిఐ సృజన్‌బాబు, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## అసెంబ్లీలో కోడుమూరు సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే



**గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ఈ నెల 27వ తేది వరకు జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు గురువారం వాడిగా వేడిగా జరిగాయి. ఈ సమావేశంలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ నియోజకవర్గంలోని సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణ ప్రజలకు సుదీర్ఘ కాలం నుంచి తాగు సమస్యలు ఉన్నాయన్నారు. అంతే గాక ఇక్కడే నీటి పారుదల శాఖకు సంబంధించిన స్థలాల్లో గత ఇరవై ఏళ్లపాటు గుడెసలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, ఈ స్థలాలకు ఇంటి పట్టాలు కావాలని ఆ కాలని ప్రజలు అనేక సార్లు తన దృష్టికి తెచ్చారన్నారు. అదే విధంగా సి.బెళగల్ మండలంలోని జి.సింగవరం గ్రామంలో ఇంటి పట్టాలకు అనువైన ప్రభుత్వ స్థలం ఉందని వీరందరికి ఇళ్ల పట్టాలు అందించేందుకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని సభా అధ్యక్షులకు విన్నవించారు. అలాగే కర్నూలు మండలంలో ఇంటి పట్టాలు అందించాలన్నారు. అంతే గాక కోడుమూరు నియోజకవర్గంలో ఆయా గ్రామాలల్లో బుడగ జంగాల ప్రజలు ఎంతో కాలం నుంచి నివాసాలు చేస్తున్నారని, వీరికి ఇంత వరకు కుల ధృవీకరణ సర్టిఫికెట్లు లేవన్నారు. నియోజకవర్గంలోని కోడుమూరు నుంచి గూడూరు, సుంకేసుల నుంచి తిమ్మందొడ్డిలతో పాటు మరో ఆరు చోట్ల రోడ్ల పరిస్థితులు సరిగా లేవని, వీటిపై ప్రభుత్వం స్పందించాలని సభలో సమస్యలపై స్పీకర్‌కు ఎమ్మెల్యే సుధాకర్ విన్నవించారు.

### ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో

## పవర్‌లేని జనరేటర్..!

**గంటల తరపడి పవర్‌పోతే ఇబ్బందులు తప్పవు**

**నామకపువాస్తిగానే జనరేటర్**

**మైనర్ రిపేరులు పట్టించుకునే నాదుడే కరువు**

**5 సంవత్సరాలకు ఒక్కసారే పవర్ జనరేటర్ పని**





**ఆత్మకూరు సెప్టెంబర్21,ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాలో ప్రజా సమస్యలపై కంప్యూటరులలో డేటలు, ప్రజలకు సంబందించిన వివరాలను ఎప్పటికప్పుడు అందించాల్సిన పరిస్థితి ఈ రోజులో నెలకొందని చెప్పవచ్చు. ఒకవేళ అనుకోని రితిలో గంటల తరబడి పవర్ పోతే అధికారులకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పవచ్చు. ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో పవర్‌లేని ఎలక్ట్రికల్ జనరేటర్‌పై మైనర్ రిపేరులు కూడా పట్టించుకోలేని విదంగా అధికారులు విధులు కొన సాగిస్తున్నారంటే దీని బట్టి అధికారుల పనితీరు ఏవిదంగా పనిచేస్తుందో అందరికి అర్థం అవుతుంది. గత 5 సంవత్సరాల క్రితం ఎన్నికల సమయంలో రాత్రివేళాలలో విద్యుత్ పోతే అత్యావసర సమయానికి ఎన్నికల హాడావుడి ఉండడంతో పవర్ జనరేటర్‌తో కార్యాలయం అంతా విద్యుత్ దీపాలతో వెలుగుతూ ఉండేది. ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ ఎలక్ట్రికల్ పవర్ జనరేటర్‌ను పట్టించుకునే అధికారులు కరవైయ్యారని చెప్పవచ్చు. వేల రూపాయాల ప్రజా ధనాని దుర్వినియోగం చేయడం అంటే ఇదే మరి విద్యుత్ కోతలు జరుగుతుండడం లేక గాలి వాన భీభత్సానికి కరెంట్ తీగలు తెగిపోవడం వంటి సమస్యలు ఉండడంతో ఏదో ఒక చోట విద్యుత్ సమస్యలను తలెత్తునే ఉంటాయి. గురువారం పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో దాదాపు గంట సేపు కరెంట్ లేకపోవడంతో కార్యాలయం అంతా పట్టపగలే చీకటితో కమ్ముకొని ఉంది. ఒక వైపు ఉడకపోతా మరోవైపు సమస్యలపై వచ్చిన ఫిర్యాదు దారులు ఉండడంతో కరెంట్ లేక అధికారులు పడ్డా ఇబ్బందులు చూస్తే ప్రజలు ముక్కునవ్రేలు వేసుకుంటున్నారు. చీకటిలో ఏ కాగితాం ఎలా పనిచేస్తుందో అనికూడా తెలుసుకోలేని అధికారులు పనిచేస్తున్న తీరుపై కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అందరు చూసే విదంగా పేరుకు మాత్రం ఎలక్ట్రికల్ పవర్ జనరేటర్ కనిపిస్తుందే తప్పా వాటిని వినియోగించుకోవడంలో అధికారులు పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని చెప్పవచ్చు. వేల రూపాయాలు కొనుగోలు చేసిన పవర్ జనరేటర్ కనీసం మైనర్ రిపేరులకు నోచుకోవడం లేదు. తహశీల్దార్ కార్యాలయంలో ఇలాగే కొనసాగితే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు.

## ఘనంగా గణనాథుల నిమజ్జనం



**బేతంచెర్ల, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో 18వ తేది కొలువైన 46 గణనాథుల నిమజ్జన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా వివిధ కాలనీల్లోని గణనాథులు మూడు రోజులపాటు పూజలందుకుని ఆయా గణేష్ కమిటీల ఆధ్వర్యంలో డీజే సౌండ్స్ మధ్య గణనాథులను ఉత్సవరూపంలో పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తూ వినాయకఘాట్‌లో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ ప్రీతమ్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

**నిరుత్సాహ పరిచిన నిమజ్జన ఉత్సవాలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేరొందిన బేతంచెర్ల గణేష్ ఉత్సవాలు కేవలం డీజే సౌండ్స్‌కే పరిమితం కావడంతో ప్రజల్లో నిరుత్సాహం వెల్లువిరిసింది. రాష్ట్రంలో అనేక జానపత కళలకు నిలయంగా మారినా బేతంచెర్ల గణేష్ నిమజ్జనోత్సవాలు కేవలం డీజేలకు పరిమితం కావడంతో వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన జానపదాల అభిమానులు నిరుత్సాహానికి గురయ్యారు. అలాగే పట్టణంలో పాతబస్టాండ్ నందు గణేష్ విగ్రహాలు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం వందలాది మంది వేచి ఉన్న సాయంకాలం 6గంటల వరకు గణేష్ విగ్రహాలు రోడ్డుపైకి రాకపోవడంతో పలువురు మహిళల నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాల కేంద్ర కమిటీ నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ఈసారి ఉత్సవాలను కేవలం మట్టి విగ్రహాలతోనే నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే జానపద కళలకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ కళాకారులను మరచి ఆధునీకరణ అయిన డీజే సౌండ్స్‌తో ఉత్సవాలను నిర్వహించడం పై పలువురు పెదరి విరుస్తున్నారు. డీజే సౌండ్స్ సౌండ్ పొలూష్యన్‌గా మారాయని వాటిని నివారించేందుకు కేంద్ర కమిటీ చొరవ చూపుతూ పలు ప్రాచీన కళలకు జీవం పోసేలా ఉత్సవాలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. జానపత కళలు సైతం డీజే సౌండ్స్‌కు అనుగుణంగా రూపాంతరం చెందుతుండడం పట్ల పలువురు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీజే సౌండ్స్‌ను అనుసరించి కోలాటాలు వేయడం పట్ల యువత హర్షం వ్యక్తం చేసిన జానపత కళల అభిమానులు మాత్రం కళల ప్రాచుర్యం తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై ఉత్సవ కమిటీ పునరాలోచించి ఇక మీదట జరగబోయే ఉత్సవాల్లో తెలుగునాటి కళలైన జానపద కళలతోపాటు ఇతర ప్రాచీన కళలను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు. ఆయా కార్యక్రమాల్లో కేంద్ర కమిటీ ప్రతినిధులు గౌరు ఉసేన్‌రెడ్డి, మారుతి కృష్ణశర్మ, శ్రీధర్‌రెడ్డి, గణేష్ కుమార్‌రెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## భారీగా శోభాయాత్ర

**- పురశీదులగుండా గ్రామోత్సవం - గంగమ్మ ఒడిలోకి గణనాథులు**



**గడివేముల, సెప్టెంబర్21, ప్రభాతవార్త ;** ఐదు రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడు గురువారం నాడు గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. గడివేములోని స్థానిక శివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మొదటగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథులను శోభాయాత్రగా తీసుకెళ్లి గ్రామంలోని పురవీధులగుండా గ్రామోత్సవం నిర్వహించి పిల్లా పెద్ద తేడా లేకుండా గ్రామంలో పాల్గొని రంగులు చల్లకుంటూ మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు బుధవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి గురువారం వేకువజామున 3 గంటల వరకు నిర్విరామంగా భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తిభావాన్ని చాటుకున్నారు. మండలకేంద్రమైన గడివేములలో దాదాపుగా 13 గణేష ప్రతిమలను ఐదు రోజులపాటు పూజలు నిర్వహించి గురువారం నాడు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షణ్ముఖ సాయిరామ్, సాయి, మహేష్‌బాబు, రాఘవేంద్ర, తరుణ్, రాజా, సత్యనారాయణ, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు వైసీపీ పతనానికి నాంది



**నంద్యాల విద్య సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** చంద్రబాబు అరెస్టుతో వైసీపీ పతనానికి నాంది అని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనం దరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తు 9వ రోజు నిరాహారదీక్షలో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డిలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్షలో పాల్గొన్నారు. ఈనిరసన దీక్షల్లో మండలంలోని చుట్టుపక్క గ్రామాల బోయ వాల్మీకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఇప్పటికే అధిక సంఖ్యలో వ్యతిరే కంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీకి పుట్టగతులుండవని పేర్కొన్నారు. ఈచీకిటి రాజ్య ంలో పోరాటమే శరణ్యమని పిలుపునిచ్చారు. చంద్రబాబును విడుదల చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. దీక్ష శిబిరం వద్ద వాల్మీకి సంఘం వారికి న్యాయవాది రామచంద్రరావు సంఘీభావం తెలిపారు. బిసి సంఘం నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ముగిసిన వినాయకుల నిమజ్జనం



**వెల్దుర్తి, సెప్టెంబర్21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో వినాయకచవితి పండుగ రోజున ప్రతిష్టించిన గణనాథులకు గురువారం నిమజ్జనం సందర్భంగా భక్తిశ్రద్దలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు, ప్రసాదాలు వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పూజల అనంతరం ట్రాక్టర్లపై ఊరేగింపుగా గణనాథులను ఊరేగించారు. మహిళలు, యువకుల కోలాటాలు అందరిని ఆకట్టుకున్నాయి. డిజెలు, బాణసంచా, డ్రమ్స్, రంగుల నడుమ గణనాథుల ఊరేగింపులో యువత చిందులు త్రొక్కారు. కొత్తబస్టాండ్, పోలీస్‌స్టేషన్, మెయిన్‌బజార్, పాతబస్టాండ్ మీదుగా లద్దగిరి రోడ్డులో ఉన్న హంద్రీనీవా కాలువలో గణనాథులను నిమజ్జనం చేశారు. అయితే మెయిన్‌బజార్‌లో గణనాథులు ట్రాక్టర్లపై ఊరేగింపుగా వెళ్తున్న సమయంలో రెండు గ్రూపుల వారు ఒకరికొకరు ఘర్షణకు దిగినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి హుటాహుటీన సిబ్బందితో అక్కడకు చేరుకొని గొడవ పడుతున్న వారిని చెదరగొట్టారు. దీంతో వినాయకుల ఊరేగింపు యథావిధిగా కొనసాగింది. ఎత్తయిన విగ్రహాల ఊరేగింపుతో దాదాపు 4 గంటల పాటు విద్యుత్ అధికారులు విద్యుత్‌కోత విధించారు. ఊరేగింపు పూర్తయ్యాక విద్యుత్‌ను పునరుద్దరించారు. కర్నూలు దిశ పోలీస్‌స్టేషన్ సిఐ కళావెంకటరమణ, క్రిష్ణగిరి ఎస్సై ఆర్.సురేష్, వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వినాయక విగ్రహాల వద్ద అన్నదానం చేయడము ఎంతో పుణ్యం-గడ్డం



**కోవెలకుంట్ల , సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** వినాయక విగ్రహాల వద్దకు ఎంతో మంది భక్తులు పూజలో పాల్గొనడానిక వస్తుంటారని అలాంటి వారికి అన్నదానము చేయడము ఎంతో పుణ్యమని మాజీ మార్కెట్ యాడు ఛైర్మన్ తెలుగు దేశం పార్టి సీనియర్ నాయకుడు గడ్డం నాగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం అవరణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహము వద్ద అయన కుటుంబ సమేతముగా గురువారము పూజలు చేశారు అనంతరము స్వామి దర్శణమునకు వచ్చిన వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమము చేశారు ఇందులో అయనే స్వయంగా భక్తులకు అన్నదానము చేశారు.

## రహదారిని కప్పేస్తున్న కంప చెట్లు

**మీర్జాపురం(కొలిమిగుండ్ల), సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల నుండి మీర్జాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని కంప చెట్లు కప్పేస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్నికోట, పేరుసోముల అర్‌అండ్‌బి రహదారిలో బాగమైన ఈ రోడ్డు న ందు కొలిమిగుండ్ల నుండి మీర్జాపురం గ్రామానికి వెళ్లే పలు ప్రాంతాలలో గత కొద్ది కాలంగా రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కారణంగా ప్రధాన రహదారి మూసుకుపోయాలా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిత్యం వాహనాలు సంచరించే రహదారి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని వాహనచోదకులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కారణంగా ఎదురు వస్తున్న వాహనాలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో వాహనదారుల్లో ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయోనన్న ఆందోళన నెలకొంది. కొలిమిగుండ్ల నుండి మీర్జాపురం వరకు నాలుగైదు చోట్ల కంప చెట్లు పూర్తి స్థాయిలో రహదారిని కప్పివేశాయి. ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే సంభంధిత అధికారులు చర్యలు తీసుకొని రోడ్డుకు ఇరువైపులా వున్న కంప చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా

**- కాటసాని ఓబుల్‌రెడ్డి**




**బనగానపల్లె, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బనగానపల్లె నియోజకవర్గ అండర్-14, అండర్-17 క్రీడా పోటీలను బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ క్రీడాకారులను కాటసాని ఓబుల్‌రెడ్డి పరిచయంచేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడే మండలస్థాయిలో సెలక్ట్ అయిన బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలకు చెందిన బాలబాలికలకు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, త్రోబాల్, వాలీబాల్, యోగా మొదలగు క్రీడాంశాలల్లో టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందని నియోజకవర్గస్థాయిలో సెలక్ట్ అయిన బాలబాలికలకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో క్రీడల్లో పాలుపంచుకోవడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి స్వరూపరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బయన్న, స్కూల్ గేమ్స్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైసీపీ మాజీ రైతు విభాగం అధ్యక్షులు మంగవరపు శివరామిరెడ్డి, పీఆర్ చిన్నఓబుళరెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, మెటికెల నారాయణ, శేఖర్‌రెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, వెంకటాపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి, రామతీర్థం సర్పంచ్ సురేష్, విఠలాపురం గాలి వీరారెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కాణిపాకం వరసిద్ది వినాయకస్వామికి

## పట్టు వస్త్రాల సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్21, ప్రభాతవార్త :** కాణిపాకంలో శ్రీవరసిద్ది వినాయక స్వామివారికి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని శ్రీశైల దేవస్థానం తరుపున గురువారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎస్.వి.మోహన్, అర్చ కస్వామి, వేదపండింతులు తదితరులు ఈ పట్టు వస్త్రాలను సమర్పించారు. సెప్టెంబర్ 18 వ తేది నుండి ప్రారంభమైన కాణిపాక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 8వ తేదితో ముగియనున్నాయి. ఈ సమర్పణకు ముందుగా కాణిపాక దేవస్థాన కార్యనిర్వహణాదికారి ఎ.వెంకటేష్, సహాయ కార్యనిర్వహణాదికారులు ఎస్.వి.కృష్ణరెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, వాసు, అర్చకులు, వేదపండింతులు సాదరంగా దేవస్థానం అదికారులను ఆహ్వానించారు. తరువాత సంప్రదాయబద్ధంగా మేళాతాళాలతో శ్రీస్వయంభు వరసిద్ది వినాయకస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి, స్వామివారికి పూజాదికాలను జరిపించడం జరిగింది. అనంతరం ఈ దేవస్థానం అదికారులను, అర్చకులను, కాణిపాక కార్యనిర్వాహణాదికారి, అర్చకస్వాములు, వేదపండింతులు వేధాశీర్వచనముతో సత్కరించారు. కాగా ఆలయ సంస్కృతి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకోని ప్రతిసంవత్సరం వరసిద్ది వినా యకస్వామి బ్రహ్మోత్సవాల సమయము ఈ పట్టవస్త్రాలను సమర్పించడం జరుగుతోంది.

## అంబోతు మంత్రి అంబటి మంత్రి పదవికి అనర్హుడు



**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి అంబటి మదమెక్కి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినవాడు ఇలాంటి వ్యక్తి మంత్రిపదవికి అనర్హుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తు వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ కర్నూలు టిడిపి ఇంచార్జీ భరత్ అధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షనేత అక్రమ అరెస్టుకు సంబంధించిన అంశాన్ని మాత్రమే చర్చకు తీసుకురావాలని ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి డిమాండ్ చేయగా మంత్రి అంబటి రాంబాబు బాలకృష్ణపై మీసం దువ్వి, తొడగొట్టి సవాల్ చేశారు. ప్రతిపక్షం ఉండేది ప్రజల పక్షాన సభలో గళం విప్పి మాట్లాడుతుందని దానికి అధికార పక్షం సమన్వయంతో సమాధానం ఇవ్వాల్సిన బాద్యత ఉందన్నారు. రెచ్చగొట్టడం కేవలం చేతగాని తనం అన్నారు. మీరు బాలయ్యబాబుతో సవాల్‌కు పూనుకున్నారు ఇదే దోరణి వ్యవహరిస్తే మీ నియోజకవర్గంలోని ఎన్ బి కె ఫ్యాన్స్ అడుగు పెట్టనివ్వరని హెచ్చరించారు. కేవలం అమ్మాయిల కోసం ఒక అంబోతులా వ్యవహరించే నీవు మహిళలను కించపరిచేలా ఒక గంటకెంతా అరగంటకెంతా అని రేటుకట్టి మాట్లాడిన నీ గత ప్రసంగాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయన్న విషయాన్ని మరిచిపోయా? నీవు మంత్రి పదవికి అనర్హుడవని పేర్కొన్నారు. ఇప్పటికైనా అంబటిని పదవి నుండి తొలగించాలని ఇలాంటి వారు మంత్రిపదవిలో ఉండడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్రకుమార్, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, జనసేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేఖ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దేశ సుపరిపాలన, పేదల సంక్షేమం బిజెపితోనే సాధ్యం

**:- బిజెపి జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ**



**కర్నూలు రూరల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** దేశ సుపరిపాలన, పేదల సంక్షేమం బిజెపితోనే సాధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. గురువారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ మినిస్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ శాఖ భారత ప్రభుత్వం వారి సూచికను బిజెపి జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో తొలిసారిగా పేదల భద్రత ఆత్మగౌరవాన్ని పొందిన ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. 80కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 1121+ఎల్ఎంటి ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, ఒకే దేశం ఒకే రేషన్ కార్డు విధానం ద్వారా దేశమంతటా నిరంతరంగా రేషన్ అందుబాటు, ప్రపంచంలో అతిపెద్ద ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమం 48.27ద్వారా కోట్లకు పైబడి జనధన్ ఖాతాలు, రైతు సంక్షేమానికి రైతుల ఆదాయం పెంపు, రైతులకు విత్తనాల నుంచి మార్కెట్ వరకు ఆధునిక సదుపాయాల కల్పన బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు. నారి శక్తికి నూతన ఉత్తేజమన్నారు. బలహీన వర్గాలకు ఆకాంక్షల సాకారం ఈడబ్ల్యుఎస్ ఉద్యోగం, విద్య సంస్థలో 10శాతం రిజర్వేషన్, హక్కుల పరిరక్షణ కోసం ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయ సహకారం బలోపేతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల ప్రేమ్‌కుమార్, ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు సాయి, కోడుమూరు నియోజకవర్గ కన్వినర్ సద్దల మధుకిషోర్, రంజిత్, చంద్రశేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ అనురాధ, మధు, హరి పాల్గొన్నారు.

## గైనిక్ విభాగపు హెచ్ఓడికి అడిషనల్ అండ్ డిఎంఈ పదోన్నతి



**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగపు హెచ్ఓడిగా పనిచేస్తున్న డా.ఎస్ మాణిక్యరావుకు అడిషనల్ అండ్ డిఎంఈ పదోన్నతి లభించింది. గురువారం గైనిక్ విభాగం నందు ఆయనను ఘనంగా సన్మానించి శాలువ, పూలమాలలతో వైద్యులు మరియు ఇతర సిబ్బందితో కలిసి ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారి డా.వి.వెంకటరంగారెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గైనిక్ విభాగంలో డా.మాణిక్యరావు సేవలను కొనియాడారు. అసుపత్రిలో గైనిక్ విభాగంలో రౌండ్స్ నిర్వహించి అనంతరం అక్కడ వున్న గైనిక్ సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. అనంతరం వారి సూచనలకు సానుకూలంగా స్పందిస్తు గైనిక్ విభాగంలో అత్యవసర పరికరాలు మరియు ఏసీ మరమ్మత్తులకై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నట్లు ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనళిని, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగంజన్, డా.కిరణ్‌కుమార్, గైనిక్‌విభాగపు వైద్యులు, డా.వెంకటరమణ, డా.రామ్ శివ నాయక్, డా.సావిత్రి, డా.శ్రీలక్ష్మీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.